సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ నందలాల్

సూర్యాపేట, జూలై 15 : ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రం, మున్సిపాలిటీల్లో ప్రజావాణి తప్పక నిర్వహించాలన్నారు. ప్రజావాణిలో అధికారులు తప్పక హాజరు కావాలని, గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ప్రతీ కార్యాలయల పరిధిలో బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని, ఉద్యోగులు, సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ప్రజావాణిలో భూ సమస్యల పరిష్కారానికి అధిక దరఖాస్తులు వస్తున్నాయని తాసీల్దార్లు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొత్తం 79 దరఖాస్తులు రాగా అందులో భూమస్యలు 39, డీఆర్‌డీఓ 17, మిగితా దరఖాస్తులు ఇతర శాఖలకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, సీపీఓ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి : కలెక్టర్

కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పీయుఎఫ్‌ఐడీసీ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై సోమవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్‌సీ నర్సింహారావు, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, పీఆర్‌డీఈ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్‌రెడ్డి, చర్ల అశోక్‌రెడ్డి, ఈఈ ప్రసాద్, కోదాడ డీఈ సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : తాసీల్దార్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ.హసీం, వ్యవసాయ అధికారి దివ్య, ఆర్‌డబ్ల్యూ ఏఈ రవికుమార్, ఎపీఎం మంజుల, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

నూతనకల్ : మండల కేంద్రంలో సోమవారం తాసీల్దార్ శ్రీనువాస్‌రావు ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఏపీఎం కరుణాకర్, మండల వ్యవసాయశాఖ అధికారి మురళి, పీఆర్‌ఏఈ లావణ్య, ఎంఈఓ రాములునాయక్ ఉన్నారు.

రెండున్నరేండ్లు దాటితే అంగన్‌వాడీల్లో చేర్చాలి

- ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి

మోతెలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి

మోతె, జూలై 15 : రెండున్నరేండ్లు దాటిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అమ్మమాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, పార్వతి, ఆశవర్కర్లు, లక్ష్మి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

- మఠంపల్లి : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రాములమ్మ, రమణ, గోవిందమ్మ, వీరజానకి, ధనమ్మ, కృష్ణవేణి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
- మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని అంగన్వాడీ-4 ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో అంగన్‌వాడీ టీచర్ ప్రియాంక, ఆయ లక్ష్మి పాల్గొన్నారు.
- హుజూర్‌నగర్ : పట్టణంలోని అంగన్‌వాడీ-4 ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో వార్డు కౌన్సిలర్ జక్కుల శంభయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి, అంగన్ టీచర్ శాంతి రాజ్యం, తల్లులు సంధ్య, నవత, సత్యవతి పాల్గొన్నారు.
- సూర్యాపేట రూరల్ : పట్టణ పరిధిలోని 13వార్డు గాంధీనగర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, అంగన్‌వాడీ టీచర్ మీసాల సైదమ్మ, ఆశ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.
- నాగారం : నాగారం మండలం వర్ధమానుకోట, లక్ష్మాపురం, పస్తాల అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, అంగన్‌వాడీ టీచర్ దాసరి లక్ష్మి, గుండ రూప, బింగి మంజుల, కవిత, ఆయా సుశీల, నాగమ్మ, హేమలత, లింగమ్మ పాల్గొన్నారు.

కోదాడ కోర్టు ఏజీపీగా సంపెట సుధాకర్

సంపెట సుధాకర్‌గౌడ్

కోదాడ, జూలై 15 : పట్టణ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా (ఏజీపీ)గా కోదాడకు చెందిన సంపెట సుధాకర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం నుంచి ఆయన నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. మండలంలోని కొమరబండకు చెందిన సుధాకర్ 2007 నుంచి 17 సంవత్సరాలుగా న్యాయవాదిగా కోదాడ కోర్టులో సేవలందిస్తున్నారు. కాగా తను ఏజీపీగా నియామకం అయ్యేందుకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : సీఐ రాము

కోదాడలో మాట్లాడుతున్న సీఐ రాము

కోదాడ రూరల్, జూలై 15 : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ టి.రాము అన్నారు. పట్టణ పరిధిలోని నయానగర్‌లో గల సుగుణ ఇంటర్, డిగ్రీ మహిళా కళాశాలలో సోమవారం జిల్లా పోలీస్ కళాజాత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ మోసాలకు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు, యువతులు వేధింపులకు గురైన సమయంలో 100కు కాల్ చేసి పోలీసుల సేవలు పొందాలన్నారు. అనంతరం కళాబృందం నేరాలు, మోసాలపై ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఏఎస్ఐ చారి, ప్రిన్సిపాల్ ధనీశ్, యాకూబ్, ఎల్లయ్య, గోపి, కృష్ణ, చారి, నాగార్జున, విద్యార్థినులు పాల్గొన్నారు.

నాగారం : సైబర్ నేరాలపై మండల కేంద్రంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. జమ్దార్ వల్కి వెంకన్న, కానిస్టేబుల్ గుండగాని ఎల్లయ్య, వీరూనాయక్, నారాయణరెడ్డి ఉన్నారు.

పేద విద్యార్థుల కోసం నెల జీతం

- హెడ్ కానిస్టేబుల్ రమేశ్ దాతృత్వం

పేద విద్యార్థులకు సామగ్రి అందిస్తున్న రమేశ్

సూర్యాపేట అర్బన్, జూలై 15 : పేద విద్యార్థులకు సాయం చేసేందుకుగాను ఏడాదిలో ఒక నెల జీతం ఖర్చు చేసి వారికి పుస్తకాలు, ఇతర సామగ్రి అందిస్తున్నాడు హెడ్ కానిస్టేబుల్ పాలవెల్లి రమేశ్. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని ఆయన అందించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తాను పేదరికం నుంచి వచ్చానని, ఆ కష్టాలు తనకు తెలుసని అందుకే పేదలకు తన వంతు సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. అపూర్వ బదిరుల పాఠశాలలో సుమారు 53 మంది విద్యార్థులకు రూ.70వేల విలువైన సామగ్రి అందించినట్లు పేర్కొన్నారు.

ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

చివ్వెంల, జూలై 15 : మండల పరిధిలోని ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆషాఢమాస స్వాతి నక్షత్రం సందర్భంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సమయానికి రారు.. పట్టించుకోరు!

ఇదీ ప్రభుత్వ ఉపాధ్యాయుల తీరు

- పెన్‌పహాడ్ ప్రాథమిక పాఠశాలలో టీచర్ల నిర్లక్ష్యం
- ఉదయం 9:30 దాటినా విధులకు హాజరు కాని వైనం
- ప్రైవేటు బాట పడుతున్న విద్యార్థులు

సోమవారం ఉదయం 9:45 గంటలైనా పెన్‌పహాడ్ ప్రాథమిక పాఠశాల తలుపుకు తాళం తీయకపోవడంతో అరుబయటే ఉపాధ్యాయుల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

పాలకవీడు, జూలై 15 : ఇప్పటికే ప్రభుత్వ విద్య పడకేస్తున్నదని విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల తీరు అందుకు ఊతం పడుతున్నది. పాలకవీడు మండలంలో పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు నిత్యం వినవస్తున్నాయి. సోమవారం మండలంలోని జాన్‌పహాడ్ ప్రాథమిక పాఠశాల తులుపులను 9:45 గంటలైనా తెరువకపోడం ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఉపాధ్యాయులు రాకపోవడంతో అప్పటికే వచ్చిన విద్యార్థులు ఆరుబయట ఆటలాడుతూ వారి కోసం ఎదురు చూశారు. పాఠశాలలో మొత్తం 30మందికి పైగా విద్యార్థులు ఉండగా, ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఏ ఒక్కరూ సమయానికి హాజరు కాకపోవడం గమనార్హం. చాలా రోజుల నుంచి ఇదే తంతు కావడంతో ఉపాధ్యాయుల తీరుకు విసిగిన తల్లిదండ్రులు భారమైనా చేసేది లేక ప్రైవేటు స్కూళ్ల బాట పడుతున్నామని చెబుతున్నారు. ఈ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఆవరణలోనే ఉన్నా.. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కాంప్లెక్స్ హెచ్ఎం లింగయ్య వివరణ కోరగా.. తాను కొత్తగా బదిలీపై వచ్చానని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఎంఈఓ ఛత్రూనాయక్ వివరణ కోసం ఫోన్ చేయగా ఆయన లిఫ్ట్ చేయలేదు.

విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్ల : బీసీ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

నడిగూడెం : పోలీసుల అదుపులో విద్యార్థి సంఘం నాయకులు

సూర్యాపేట రూరల్, జూలై 15 : సెక్రటరీయేట్ ముట్టడికి నిరుద్యోగులు ఇచ్చిన పిలుపు మేరకు బయల్దేరిన బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు సోమగాని వేణుగౌడ్, బీఆర్ఎస్‌వీ విద్యార్థి సంఘాల నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసి సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకులు మహేశ్, ప్రభాకర్, ఉపేందర్, కమల్, దినేశ్ ఉన్నారు.

- నేరేడుచర్ల : బీసీల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు తరలి వెళ్లకుండా పట్టణంలోని నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, గుర్రం మార్కండేయలను సోమవారం నేరేడుచర్ల పోలీసులు మందస్తుగా అరెస్ట్ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : డీవైఎఫ్ఐ

నడిగూడెం : అభ్యర్థుల కోసం డీఎస్సీ పోస్టులు పెంచాలని నిరసన చేస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్‌వి నాయకులు మేకల వీరబాబు, డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు జమ్మి ఎల్లయ్య, నోసిన అంజి, ఎస్ఎఫ్ఐ నాయకులు కామళ్ల ప్రవీణ్, గోలి త్రినేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల అక్రమ అరెస్ట్ సరికాదు : బీఆర్ఎస్వీ

పాలకవీడు : సెక్రటేరియట్ ముట్టడికి యత్నించిన నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. సెక్రటేరియట్ ముట్టడి అడ్డుకోవడంలో భాగంగా ముందస్తు చర్యల్లో ఎల్లాపురం గ్రామానికి సతీశ్‌ను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు.

- నాగారం : మండల కేంద్రంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు, టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు జిల్లా మధు, ఉపాధ్యక్షుడు చిప్పలపల్లి బాలస్వామిను నాగారం పోలీసులు అరెస్టు చేశారు.

నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి : నాగేశ్వర్‌రావు

గరిడేపల్లి : నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని మలిదశ ఉద్యమకారుడు మండవ నాగేశ్వర్ రావు అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు చేస్తున్న నిరసన సీఎం రేవంత్‌రెడ్డికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. నిరుద్యోగుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని, అధికారంలోకి రాగానే ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని చెప్పి ఇప్పుడు యువతను సీఎం మోసం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులంతా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో ఉద్యమకారులు పిడమర్తి అంజి, జట్టుకొండ మధు, అమరగాని లక్ష్మణ్, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూలీ రేట్లు పెంపునకు యాజమాన్యాల అంగీకారం : బీఆర్ఎస్‌కేవీ

హుజూర్‌నగర్, జూలై 15 : కూలీ రేట్లను 15 శాతం పెంచడానికి యాజమాన్యాలు అంగీకారం తెలిపినట్లు బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. వర్తక సంఘం, కిరాణ, మెడికల్, ఆటో మొబైల్, ఐరన్, ఫ్యాన్సీ, క్లాత్ మర్చంట్ వ్యాపారాల యాజమాన్యాలు హమాలీలతో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాపారులు బోనాల కృష్ణారావు, ఉప్పుల రమేశ్. ఆనంద్, నర్సింహారావు, అనిల్, శంకర్, జగన్ బీఆర్ఎస్ కేవీ నాయకులు ముసంగి శ్రీను, భాస్కర్, నాగరాజు, వెంకన్న, రామయ్య, ధనుంజయ పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు మంత్రికిఆహ్వానం

కోదాడ రూరల్, జూలై 15 : ఆగష్టు 5న కోదాడ పట్టణంలో నిర్వహించే ది కోదాడ లారీ అసోసియేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని అసోసియేషన్ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలసి ఆహ్వానం అందించారు. వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు కనగాల నాగేశ్వర్‌రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి తూనం కృష్ణ, యలమందల నర్సయ్య, విలాసకవి నరసరాజు ఉన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలి : పీడీఎస్‌యూ

బొడ్రాయిబజార్, జూలై 15 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల ఎస్సీ బాలికల హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి మాట్లాడుతూ ఎస్సీ బాలికల వసతి గృహం ప్రహరీ గోడ కూలి నాలుగేళ్లవుతున్నా నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, విద్యార్థినులు నందిని, కృష్ణవేణి, మానస, మమత, పూజ, శైలజ, శ్రావణి, అనూష, శిరీష, జ్యోతి, దీపిక, అంజలి తదితరులు పాల్గొన్నారు.

సహజ కాన్పులపై అవగాహన

తిరుమలగిరి పీహెచ్‌సీలో గర్భిణీలకు అవగాహన కల్పిస్తున్న సీహెచ్ఓ బిచ్చానాయక్

తిరుమలగిరి, జూలై 15 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం గర్భిణులకు సహజ కాన్పులపై అవగాహన కల్పించారు. సీహెచ్ఓ బిచ్చానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానాల్లో మాత్రమే సహజ కాన్పులు జరుగుతాయని, ప్రైవేటు దవాఖానాలకు వెళ్లే ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

బురద రోడ్డుపై స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

అదుపుతప్పి రోడ్డు కిందకు దిగబడిన స్కూల్ బస్సు

అర్వపల్లి, జూలై 15 : మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామానికి వెళ్లే రోడ్డు మర్వాలు పడడంతో చిత్తడిగా మారింది. సోమవారం విద్యార్థులతో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు అదుపుతప్పి రోడ్డు కిందకు వెళ్లి బురదలో దిగబడింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే బ్రేక్ వేయడంతో ప్రమాదం తప్పింది. అధికారులు స్పందించి బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సంకల్ప హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

మోకాలికి శస్త్ర చికిత్స చేస్తున్న వైద్యులు

కోదాడటౌన్, జూలై 15 : పట్టణంలోని సంకల్ప హాస్పిటల్‌లో సోమవారం అరుదైన శస్త్ర చికిత్స చేశారు. మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామానికి చెందిన సైదారావుకు రోడ్డు ప్రమాదంలో మోకాలులో ఆంటీరియల్ క్రూషియల్ లింగమెంట్ తెగిపోయింది. అతడు సంకల్ప హాస్పిటల్‌ను సంప్రదించగా వైద్యులు అర్థస్కోపిక్ సర్జరీ ద్వారా ఇంప్లాంట్ వేసి లింగమెంట్‌ను సరిచేశారు. శస్త్ర చికిత్సలో వైద్యులు సందీప్‌రెడ్డి, కార్తీక్, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డు అసిస్టెంట్ల నిరసన

ఆత్మకూర్.ఎస్, జూలై 15 : డీటీ వేధింపులు తాళ క కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కన్నాపురం గ్రామానికి చెందిన రికార్డు అసిస్టెంట్ తెడ్డు ప్రశాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినెట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రశాంత్ ఆత్మహత్యకు కారణమైన డిప్యూటీ తాసీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల తాసీల్దార్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. పూర్వ వీఆర్ఏ రాష్ట్ర కోకన్వీనర్ ఎ.మల్లయ్య, సూర్యాపేట జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ.జహంగీర్, దారా సతీశ్, పి.సుధాకర్, కుసుమ సైదులు, సలీం తదితరులున్నారు.

చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించాలి : దుర్గాప్రసాద్

కోదాడటౌన్, జూలై 15 : పట్టణంలోని వర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ఆదరించాలని నిర్వాహకులు ముద్దాడ దుర్గాప్రసాద్ కోరారు. పట్టణంలోని వర్తక సంఘం భవనంలో సోమవారం చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చేనేత హస్తకళ మేళా ఈ నెల 21 వరకు నిర్వహిస్తామన్నారు.

పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్

పాలకవీడు, జూలై 15 : మండలంలోని హన్మయ్యగూడెంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ సోమవారం తెలిపారు. రూ.5,040 నగదు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


సాగర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల

బీఆర్ఎస్ నాయకుడికి మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట టౌన్, జూలై 15: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు కొండపల్లి సాగర్‌రెడ్డిని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, ఉప్పల ఆనంద్, నెమ్మాది భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం

హుజూర్‌నగర్, జూలై 15 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరం గ్రామంలో సోమవారం స్పెషల్ డ్రైడే అమలు తీరును ఆయన పరిశీలించారు. అనంతరం హుజూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎంహెచ్ఓ పాల్గొని మాట్లాడారు. కూలర్లు, టైర్లు, పగిలిన కుండలు, జాడీలు, నీటి తొట్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందకుండా నీటిని పడేయాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా మున్సిపల్ అధికారులు చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు : డీఎంహెచ్ఓ కోటాచలం

మునగాల : మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని సోమవారం డీఎంహెచ్ఓ కోటాచలం సందర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుచ్చిపాపయ్య, వెంకటేశ్వర్లు, డాక్టర్లు శ్రీశైలం, వైష్ణవి, పీహెచ్ఎన్ శారద, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగుకాల్వల్లో పూడిక తీత

మురుగు కాల్వలో పూడిక తీస్తున్న పారిశుధ్య కార్మికులు

చిలుకూరు, జూలై 15 : మండల కేంద్రంలో పారిశుధ్యం పడకేసిందని, అధికారులు పట్టించుకోవడం లేదని నమస్తే తెలంగాణ దినపత్రికలో 'మురుగు కాల్వలు తీయండి మహాప్రభో' శీర్షకన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీఓ గిరిబాబు, కార్యదర్శి షరీఫుద్దీన్ వెంటనే వీధుల్లోని మురుగు కాల్వల్లో పూడికను సోమవారం తీయించారు. ఆయా పనులను స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మురుగునీరు నీల్వ ఉండకుండా, దోమల వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీధులు ఇరుకుగా ఉండటం వల్లే మురుగునీరు పోవడం లేదని త్వరలో కొత్త డ్రైనేజీ నిర్మిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సవార్ల ఊరేగింపు

నాగారంలో పీర్లను ఊరేగింపు

తిరుమలగిరి/నాగారం/తుంగతుర్తి/అర్వపల్లి జూలై 15 : త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం పండుగ సందర్భంగా హిందూ, ముస్లింలు సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా పీర్లను ఊరేగించారు. నాగారం మండలంలోని పస్తాల గ్రామంలో పీర్లను ఊరేగించారు. వడ్లకొండ వెంకన్న, నాతి సత్తయ్య, దేశగాని జాను, వీరేగాని రమేశ్, అనంతుల సతీశ్, సంతోశ్, లోడ్ అంజయ్య, సందీప్, పాల్గొన్నారు. తుంగతుర్తి మండలంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అనిత దంపతులు పీర్ల పండుగకు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. నిర్వాహకులు కుమ్మరి వెంకన్న, కుమ్మరి వీరయ్య పాల్గొన్నారు. అర్వపల్లి మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, పర్సాయపల్లి, కుంచమర్తి పీర్లను ఊరేగించారు. ముజావర్ షేక్ జహంగీర్, తూడి ఉపేందర్ ఉన్నారు.

మగ్గం శిక్షణతో మహిళలకు ఉపాధి : గండూరి పావని

మహిళలకు మగ్గం వర్క్ శిక్షణను